
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 256 | మంగళవారం 8 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-



## ఆగస్టు 8న వైజాగ్‌లో

# ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ప్రారంభం

### ఐపీఎల్ క్రికెటర్లు ను తయారు చేయడమే లక్ష్యం



క్రికెటర్ల వేలం ఈనెల14 న వైజాగ్

ఏ పీ ఎల్ క్రికెట్ బిడ్ కు విశేష స్పందన

ఏడు జట్లతో ఐపీఎల్ క్రికెట్ టోర్నీ

స్టార్ టీవీలో ప్రత్యక్ష ప్రసారం

టోర్నీ నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు

సానా సతీష్ బాబు రాజ్యసభ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్

THE ANDHRA CRICKET ASSOCIATION

ANDHRA PREMIER LEAGUE

**అంకుశం ప్రతినిధి అమరావతి జూలై 8**

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బీసీసీఐకు అనుబంధంగా గత 73 సంవత్సరాలుగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పనిచేస్తుంది క్రికెట్ అభివృద్ధి లక్ష్యంగా క్రికెటర్లను తయారు చేయడమే ధ్యేయంగా ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళిక బద్ధంగా యువ క్రికెటర్ ను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్ర పరిధిలోని అన్ని జిల్లాలలో క్రికెట్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు ఆంధ్రలో క్రికెట్ అభివృద్ధి ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సంబంధించి అంకుశం ప్రతినిధితో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు మాట్లాడుతూ అనేక అంశాలువివరించారువచ్చే నెలలో ఆగస్టు 8వ తారీఖు నుంచి ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏపీఎల్ 4 టోర్నమెంట్ విశాఖపట్నంలోనిఅంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నందు నిర్వహించేందుకు - మిగతా2లో

## మామిడి రైతులకు కేంద్రం అండగా నిలవాలి

- కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్?ను కోరిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- తోతాపురి మామిడి రైతులకు 12 రూ. మద్దతు ధర అందచేశాం
- మామిడి రైతుల కోసం మార్కెట్ మద్దతు కింద రూ.260 కోట్లు ఆర్థిక సాయం అందచేయండి
- వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంచాలని వినతి
- విభజన చట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరిన అచ్చెన్నాయుడు



## పేదల గుండెచప్పుడు వైయస్ఆర్

- వ్యవసాయాన్ని పండగ చేసి చూపించిన విజనరీ వైయస్ఆర్
- విద్య, వైద్యం ప్రభుత్వ బాధ్యతగా భావించి అమలు చేసిన మానవతావాది
- సంక్షేమ పథకాలతో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహనీయుడు
- ఆయన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం
- ఘనంగా వైయస్ఆర్ కు నివాళి అర్పించి, ఆయన స్మృతులు స్మరించుకున్న పార్టీ నేతలు
- తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు, రక్తదానం చేసిన అభిమానులు





# అనంతపురం, చిత్తూరు మ్యాచ్ డ్రా

### మచ్చా దత్తరెడ్డి 164 పరుగులు 9 సిక్సర్లు, 16 ఫోర్లు

### ధరణి కుమార్, మోనిష్ అర్ధ సెంచరీలు..

### మరో మ్యాచ్ లో నెల్లూరు పై కడప విజయం

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం జులై 08:**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సీనియర్స్ మల్టీ డే క్రికెట్ మ్యాచ్ లో అనంతపురం జిల్లా రంజి క్రీడాకారుడు మచ్చా దత్తారెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన వృధా అయింది మచ్చా దత్తరెడ్డి 164 పరుగులు చేసిన జట్టుని గెలిపించలేకపోయారు ఒంటరి పోరాటం చేసిన ఫలితం లేకపోయింది చివరిదాకా ఆడిన ఉపయోగం లేకుండా అయిపోయింది అనంతపురం జిల్లాకు చెందిన మిగిలిన బ్యాట్స్మెన్లు ఎవరు రాణించకపోవడంతో అనంతపురం జట్టుపై చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్ ఆధిక్యత సాధించింది ఆంధ్ర రంజీ ప్లేయర్ మచ్చా దత్తరెడ్డి 196 బంతుల్లో 9 సిక్సర్లు, 16 ఫోర్లతో 164 పరుగులు చేశాడు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీడే క్రికెట్ - మిగతా2లో



# ఆగస్టు 8న వైజాగ్‌లో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎటువంటి లోపాలు లేకుండా ఘనంగా ఈ ఏడాది ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తామని సానాసతీష్ బాబు వివరించారు గౌరవరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ప్రభుత్వం సహకారంతో అన్ని జిల్లాలను మౌలిక వసతులు సొంత స్టేడియంలో నిర్మించేందుకు ఆంధ్ర క్రికెట్ సంఘం ప్రయత్నాలను ప్రారంభించిందని సాన సతీష్ బాబు అన్నారుఆంధ్ర నుంచి ఎక్కువమంది ఐపిఎల్ క్రికెటర్లను తయారు చేయడమే లక్ష్యంగా ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏపీఎల్ అద్భుతంగా నిర్వహిస్తామని ఆంధ్రాలో ప్రతిభ ఉన్న క్రికెటర్లకు ఇది ఒక అద్భుతమైన వేదిక అని అన్ని జిల్లాలకు సమానంగా అవకాశాలు వచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని యువ క్రికెటర్లకు ప్రోత్సహించేందుకు వారి ప్రతిభను చూపించేందుకు ఇది ఒక అద్భుతమైన వేదిక అని సానా సతీష్ బాబు అన్నారు ఆంధ్రాలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గత 73 సంవత్సరాలుగా పనిచేస్తున్నదని ఎందరో అంతర్జాతీయ క్రికెటర్లు ను క్రికెట్ సంఘం తయారు చేసిందని రాబోవు రోజుల్లో మరింత మంది దేశానికి ఆడే క్రికెటర్లను రాష్ట్రం నుంచి తయారు చేయాలన్నదే లక్ష్యంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ పనిచేస్తుందని సానా సతీష్ బాబు అన్నారు రాష్ట్ర అధ్యక్షులు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని అధ్యక్షతన క్రికెట్ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యంగా క్రికెట్ కి అవసరమైన మౌలిక వసతులను పెంచాలన్నదే తమ ఉద్దేశమని అన్ని జిల్లాలలో సొంతంగా క్రికెట్ మైదానాలను ఏర్పాటు చేసి అన్ని జిల్లాలలో క్రికెట్ అభివృద్ధి చేయడానికి ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని రాబోవు రోజుల్లో మరిన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు క్రికెట్ క్లబ్ సభ్యులు అందరు సూచనలు సలహాలతో ముందుకు పోతున్నామని సానా సతీష్ బాబు అన్నారు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ గత మూడు సంవత్సరాలుగా ఆంధ్రాలో నిర్వహించడం జరుగుతున్నదని ఇప్పటివరకు ఆరు జట్లతో ఏపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారనిఈ ఏడాది ఆంధ్రాలో క్రికెటర్లు ఎక్కువ మంది ఉండడంతో ఈ ఏడాది ఇంకొక జట్టుని పెంచి ఏడు జట్లతో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏపీఎల్ నిర్వహిస్తామని ఇప్పటికే ఆంధ్ర పరిధిలోని అన్ని జిల్లాలలో ఆరువందల మందికి పైగా క్రికెటర్లు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి రంజీకి జాతీయ స్థాయికి ఆడిన క్రికెటర్లు రిజిస్ట్రేషన్లు చేసుకోవడం జరిగిందని సానా సతీష్ బాబు అన్నారు ఈనెల 14వ తారీకు వైజాగ్ సిటీ నందు గల రాడిసన్ బ్లూ హెూటల్ నందు క్రికెటర్ల వేలం పాట జరుగుతుందని ఆంధ్ర ప్రీమియర్ లీగ్ బిడ్వేసిన ఓనర్లు ఈ వేలంలో పాల్గొని క్రికెటర్లను తీసుకోవడం జరుగుతుందని గతం కంటే ఈసారి క్రికెటర్లకు సంబంధించి 35 లక్షల వరకు క్రికెటర్లకు వేలంపాటలో పాడే అవకాశాన్ని కల్పించడం జరిగిందని ప్రతి జట్టు 35 లక్షల రూపాయలు వెచ్చించి క్రికెటర్లని వేలంపాటలో కొనుగోలు చేస్తారని సాన సతీష్ బాబు వివరించారు ఏపీఎల్లో ఏడాది 7 జట్లు పాల్గొంటున్నాయని అందులో సౌత్ జోన్ సెంట్రల్ జోన్ నార్త్ జోన్ మూడు విభాగాలుగా టెండర్లను పిలవడం జరిగిందని అందులో దక్కించుకున్న వారు సౌత్ జోన్ పరిధికి మూడు జట్లు నార్త్ జోన్ పరిధికి రెండు టీమ్లు సెంట్రల్ జోన్ పరిధికి రెండు టీమ్లు మొత్తం ఏడు టీములు అధికారికంగా ఐపీఎల్ గవర్నమెంట్ కౌన్సిల్ ఖరారు చేసిందని టెండర్లు న్యాయస్థానం ఆదేశాలు ప్రకారం పగడ్బందీగా నిర్వహించామని ఎక్కడా వివాదం లేకుండా నిబంధనలు ప్రకారం ఏపీఎల్ గవర్నమెంట్ కౌన్సిల్ నిర్వహించిందని ఏపీఎల్ 4 లో ఈ ఏడాది ఆర్కే స్పోర్ట్స్ అక్షరా ఎంటర్ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విజేత సూపర్ మార్కెట్ ప్రైవేట్ లిమిటెడ్ సౌత్ జోన్అపర్ణ మైరన్ ఎక్స్పోర్ట్స్ మైత్రి మూవీ మేకర్స్ సెంట్రల్ జోన్ మార్నింగ్ గ్లోబల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ స్టీల్ ఎక్చేంజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నార్త్ జోన్ కు సంబంధించి జట్లు ఫైనల్ చేయడం జరిగిందని ఏపీఎల్ గవర్నమెంట్ కౌన్సిల్ చైర్మన్ మాజీ మంత్రి వెంకట సుజన కృష్ణా రంగారావు పర్యవేక్షణలో ట్రెజరర్ శ్రీనివాస్ ఇతర ఏప్రిల్ గవర్నిన్స్ కౌన్సిల్ సభ్యులు సమక్షంలో ఖరారు చేయడం జరిగిందని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని సానా సతీష్ బాబు అన్నారు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ లో ఈ ఏడాది మ్యాచ్లు సంఖ్య పెద్ద ఎత్తున పెరిగే అవకాశం ఉందని క్రికెటర్లకు ఎక్కువ మ్యాచ్లు ఆడే అవకాశం దొరుకుతుందని ఆగస్టు 8న ప్రారంభమయ్యే ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఫోర్ స్టార్ టీవీలో ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని టోర్నమెంట్ డే అండ్ నైట్ ఉదయం పూట కొన్ని మ్యాచ్లు రాత్రిపూట కొన్ని మ్యాచ్లు నిర్వహించడానికి వైజాగ్ స్టేడియం ని సుందరంగా తయారు చేస్తున్నామని ఇప్పటికే అందుకు సంబంధించి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ డెవలప్మెంట్ మేనేజర్లు క్రికెట్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఎటువంటి లోపాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సానా సతీష్ బాబు వివరించారు ఈనెల 14న క్రికెటర్ల వేలంపాట అనంతరం టోర్నమెంట్ కి సంబంధించి ఏపీఎల్ గవర్నమెంట్ బాడీ సమావేశం నిర్వహించి టోర్నమెంట్ విజయవంతం చేయడానికి ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నట్లు సానా సతీష్ బాబు తెలిపారు టోర్నమెంట్ నిర్వహించే టైంలో పెద్ద ఎత్తున ఐపిఎల్ టాలెంట్ హబ్ వారిని ఆహ్వానిస్తున్నామని దాదాపుగా ఎక్కువ మంది ఐపిఎల్ టాలెంట్ హబ్ వారు మన ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ని చూసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని దాని ద్వారా ఆంధ్ర ప్రీమియర్ లీగ్ లో అద్భుతంగా రాణించిన క్రికెటర్లకు ఐపిఎల్ ఆడే అవకాశం దొరుకుతుందని విశ్వాసంతో ఉన్నామని ఎందుకంటే నేరుగా ఐపిఎల్ టాలెంట్ వారు చూడడం ద్వారా మనవారికి ఎక్కువ అవకాశం వచ్చే వీలుంటుందని ఆ విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు వివరించారు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏపీఎల్ టోర్నమెంట్ ని ఆంధ్ర లోని సీనియర్ క్రికెటర్లు మాజీ క్రికెటర్లు అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా విజయవంతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందరి సలహాలు సూచనలతో ఈ ఏడాది ఏపీ ల్ ఫోర్ గతంలో ఎన్నడూ లేని విధంగా అద్భుతంగా నిర్వహిస్తూ ఆంధ్ర క్రికెట్ ప్రతిష్టను పెంచడంతోపాటు ప్రభుత్వ ప్రతిష్టను కూడా పెంచుతామని వైజాగ్ ప్రాంతంలో క్రికెట్ ఫీవర్ వచ్చే వారం నుంచి మరింత పెరిగే అవకాశం ఉంటుందని అన్ని జిల్లాలలో క్రికెట్ ఫీవర్ ఉండే విధంగా ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకోవాలని ఆలోచన చేస్తున్నట్లు సానా సతీష్ బాబు వివరించారు వైజాగ్ లో జరిగే ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏ పీ ఎల్ ఫోర్ ను ప్రతి ఒక్కరూ ఆంధ్ర క్రికెట్ సంఘానికి సహకార అందించి విజయవంతం కావడానికి ముఖ్యంగా మీడియా మిత్రులు అన్ని పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సోషల్ మీడియా ప్రతినిధులు అందరూ మన ఆంధ్ర మన ఏపీఎల్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ విజయవంతం కావడానికి సహకారము సూచనలు అందజేయాలని అందరం కలిసి ముందుకు తీసుకు పోదామని రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు విజ్ఞప్తి చేశారు

## అనంతపురం, చిత్తూరు మ్యాచ్ డ్రా

-మొదటిపేజీ తరువాయి

మ్యాచ్ లు అనంతపురం ఆర్డీటీ క్రీడా ప్రాంగణంలోని అనంతపురం క్రికెట్ గ్రౌండ్లో అనంతపురం, చిత్తూరు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ డ్రాగా ముగిసింది చిత్తూరు జట్టు ఇన్నింగ్స్ ఆధిక్యంతో 3 పాయింట్లు, అనంతపురం జట్టుకు 1 పాయింట్ దక్కింది. మూడోవ రోజు ఓవర్ నైట్ స్కోరు 199/4 బ్యాటింగ్ కు వచ్చిన అనంతపురం 90 ఓవర్లలో 377 పరుగులకు ఆలౌట్ ఆయింది. అనంతపురం బ్యాటర్ ఆంధ్ర రంజీ ప్లేయర్ మచ్చా దత్తరెడ్డి నిలకడగా రాణించాడు 196 బంతుల్లో 9 సిక్సర్లు 16 ఫోర్లతో 164 పరుగులు, గిరినాథ్ రెడ్డి 37 పరుగులు, వినయ్ కుమార్ 20 పరుగులు తీశారు. కడప బౌలర్లు శ్రీకాంత్ 5, ఆశిష్ రెడ్డి 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం చిత్తూరు రెండో ఇన్నింగ్స్ ను ప్రారంభించిన చిత్తూరు 192/2 పరుగులు చేశారు ధృవ 48 బంతుల్లో 2 సిక్సర్లు, 8 ఫోర్లతో 81 పరుగులు, మోనిష్ 64 అర్ధ సెంచరీలు చేశారు,జ్ఞానేశ్వర్ 41 పరుగులు చేశాడు. అనంతపురం బౌలర్లు రాజుకుల్లాయప్ప, ప్రదీప్ రెడ్డి చెరో ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు.

**నెల్లూరు పై కడప విజయం**

రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ లో నెల్లూరు పై కడప 5 వికెట్లతో విజయం సాధించి 6 పాయింట్లు ఖాతాలో వేసుకుంది మూడోవ రోజు ఓవర్ నైట్ స్కోర్ 179/6 బ్యాటింగ్ కు వచ్చిన నెల్లూరు 215 పరుగులకు ఆలౌట్ ఆయింది నెల్లూరు బ్యాటర్ రేవంత్ రెడ్డి 76 పరుగుల మినహా ఎవరు రాణించలేదు, కడప బౌలర్లు అరిఫ్ 4, షేక్ మొహమ్మద్ 4, షరీఫ్ 2 వికెట్లు తీసుకున్నారు. 259 పరుగులు లక్ష్యాన్ని కడప జట్టు సునాయాసంగా 43.1 ఓవర్లలో 263/5 పరుగులు చేసి పూర్తి చేసి 5 వికెట్లతో విజయం సాధించింది. కడప బ్యాటర్లు ధ్రువ 103 బంతుల్లో 3 సిక్సర్లు, 10 ఫోర్లతో 101 పరుగులు చేసి విజయానికి బాటలు వేశాడు. ధనుష్ 53, పవన్ 40, జహీర్ అబ్బాస్ 37 పరుగులు తీశారు. నెల్లూరు బౌలర్లు మాధవ్ 3, సుతేష్ రెడ్డి 2 వికెట్లు తీసుకున్నారు రేపు టోర్నమెంటుకు విశ్రాంతి ఉంటుందని తిరిగి గురువారం మ్యాచులు ప్రారంభమవుతాయని అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి భీమలింగారెడ్డి తెలిపారు

## మామిడి రైతులకు కేంద్రం అండగా నిలవాలి



**అంకుశం ప్రతినిధి అమరావతి జూలై 8** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్తూరు జిల్లా తోతాపూరి మామిడిని పండించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలబడాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను ఏపీ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. మంగళవారం ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రి చౌహాన్ తో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైతుల సమస్యలపై కేంద్ర మంత్రితో మంత్రి అచ్చెన్నాయుడు చర్చించారు. వ్యవసాయ రంగ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కేంద్ర మంత్రిని కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలో తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తౌతాపురి మామిడి ధర తగ్గడంతో రైతులకు వచ్చే నష్టాన్ని ముందుగానే గ్రహించి, ధర రూ.8 కన్నా తక్కువకు పడిపోవడంతో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ధరల లోటు చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ.12 నిర్ణయించినట్లు వివరించారు. 6.5 లక్షల మెట్రిక్ టన్నుల తౌతాపురి మామిడి పంట కొనుగోలు చేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.260 కోట్లు ఖర్చు చేస్తుందని.. కేంద్ర ప్రభుత్వం తగిన తోడ్పాటును అందచేయాలని కోరారు. మార్కెట్ మద్దతు పథకం (%వీ×ూ%) క్రింద తౌతాపూరి మామిడిపండ్లను ఫ్యాక్టరీలు లేదా వ్యాపారుల ద్వారా ప్రతి కిలో రూ.12/- ఇందులో రూ.8/- ను ఫ్యాక్టరీలు / వ్యాపారులు చెల్లించగా, మిగిలిన రూ.4/- ను రైతుల ప్రయోజనార్ధం ప్రభుత్వం భరించనుందని, ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందించాలని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రతిపాదిత పంట కోసం %వీ×ూ% క్రింద ధర లోటు చెల్లింపు (%ూణూ%) అమలులో కనీస మద్దతు ధరలో (%వీ×ూ%) 50% ను రాష్ట్ర ప్రభుత్వం భరించనున్నట్లు, కేంద్ర ప్రభుత్వం 100% భరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంచాలని కోరారు. ఉత్తర్ ప్రదేశ్ల లోని బుందేల్?ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం చేయాలన్నారు. గుంటూరులో చిల్లీ బోర్డ్, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డ్, చిత్తూరు లో మామిడి బోర్డ్ లను ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో ప్రయోజనకరమైన ఫలితాలను రాబట్టవచ్చని వివరించారు. విభజన చట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సంవత్సరంలో మామిడిపండు గుజ్జు ఫ్యాక్టరీల్లో నిల్వలు పెరగడం మరియు ఉత్పత్తి అధికంగా ఉండటం వల్ల, ధరలు గణనీయంగా పడిపోవడాన్ని దృష్టిలో ఉంచుకుని, రైతులకు న్యాయమైన ధర లభించేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు అవసరం ఉందన్నారు. రూ.12/- కిలో ధరకు, మొత్తం అంచనా వ్యయం రూ.780 కోట్లు అవుతుందని, ఇందులో ఫ్యాక్టరీలు / వ్యాపారులు ప్రతి కిలోకు రూ.8/- చెల్లించగా, అంచనా వ్యయం రూ.520 కోట్లు, మిగిలిన రూ.260 కోట్లు (రూ.4/- కిలోకు) ప్రభుత్వ భాగస్వామ్యంగా ఉంటుందన్నారు. పై అంశాలను దృష్టిలో ఉంచుకొని, కేంద్ర ప్రభుత్వం, రైతుల ప్రయోజనాన్ని కాపాడటానికి, ధర పతనం అయిన నేపథ్యంలో మార్కెట్ మద్దతు పథకం (%వీ×ూ%) క్రింద ఆర్థిక సహాయం రూ.260 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. మైక్రో ఇరిగేషన్ అమలు ద్వారా వ్యవసాయ స్థాయిలో నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, ఎరువుల వినియోగం, కూలీ ఖర్చులు మరియు ఇతర పెట్టుబడులను తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం - 2014 సెక్షన్ 46(2) ప్రకారం, రాయలసీమ, ప్రకాశం మరియు ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రాంతాల్లోని వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించిందని, ఈ ఎనిమిది వెనుకబడిన జిల్లాలలో తోట పంటల సాగుకు అనుకూలమైన వాతావరణాన్ని కలిగి ఉన్నప్పటికీ, తరచూ ఏర్పడుతున్న ఎండలు మరియు బోర్లు ఎండిపోవడం వలన రైతులు నష్టాలను ఎదుర్కొంటున్నారని వివరించారు. రైతులలో 78% మంది చిన్న మరియు అతి చిన్న రైతులే కాగా, మైక్రో ఇరిగేషన్ వ్యవస్థల ఏర్పాటుకు అవసరమైన 45% రైతుల వాటాను భరించలేని స్థితిలో ఉన్నారని, వ్యవసాయ రంగంలో సుస్థిరత కోసం మైక్రో ఇరిగేషన్ ప్రాధాన్యతను గుర్తించి, ఈ ఎనిమిది వెనుకబడిన జిల్లాల్లో మైక్రో ఇరిగేషన్ విస్తరణను లక్ష్యంగా పెట్టుకొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. 2025-26 సంవత్సరంలో సుమారు 3 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ విస్తరణతో పాటు, తదుపరి ఐదు సంవత్సరాలలో మొత్తం 15 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ విస్తరణను లక్ష్యంగా పెట్టుకున్నామని, 15% వృద్ధి సాధించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ పథకాలను ప్రోత్సహిస్తోందని అన్నారు. ఈ పథకం కింద, చిన్న మరియు అతి చిన్న రైతులకు 90% సబ్సిడీతో, అలాగే ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ అమలు చేస్తున్నామని కేంద్ర మంత్రి చౌహాన్ కు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# పేదల గుండెచప్పుడు వైయస్ఆర్



**(అంకుశం, తాడేపల్లి, జూలై 8):** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి పేదల గుండెచప్పుడు అని వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేతలు, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, అయోధ్య రామిరెడ్డి కొనియాడారు. తాడేపల్లి లోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయ ఇన్చార్జి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలోని వైయస్సార్ విగ్రహానికి పూలవేల వేసి పుష్పాంజలితో నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రులు జోగి రమేష్, వెలంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పలువురు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, వైయస్ఆర్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులతో కలిసి భారీ కేకును కట్ చేశారు. తర్వాత పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎవరెవరు ఏమన్నారంటే...

**నాయకులంతా సమిష్టిగా పనిచేయాలి : రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి**

సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎంగా వైయస్సార్ అందించిన సేవలు దేశంలోనే ట్రెండ్ సెట్ చేశాయి. ఆయన చనిపోయి 15 ఏళ్లు గడిచినా రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులు ఇప్పటికీ ఆయన్ను గుండెల్లో పెట్టుకున్నారు. ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి కార్యక్రమాల ద్వారా రైతులను రాజుగా నిలబెట్టారు. పేదవాడికి ఉచితంగా విద్య, వైద్యం అందించేందుకు ఆయన తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలు ఇప్పుడు దేశంలో అన్ని రాష్ట్రాల్లోనూ అమలవుతున్నాయి. అర్హులైన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించారని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.

**వైయస్ఆర్ నుంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలి : రాజ్యసభ సభ్యులు అయోధ్యరామిరెడ్డి**

వైయస్ రాజశేఖర్ రెడ్డి లాంటి క్రమశిక్షణ కలిగిన నాయకుడు రాజకీయాల్లో చాలా తక్కువ మంది ఉంటారు. కుటుంబాన్ని, పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేయడంలో ఆయన్ను మించిన వారుండరు. ప్రతి మనిషినీ సంతోషంగా నవ్వుతూ పలకరించడం ఆయన నుంచే నేర్చుకోవాలి. ఆయన జీవితమంతా ప్రజా సేవలోనే గడిపారు. ఆయన పాలన సమాజంలో ఎంతో గొప్ప మార్పు తీసుకొచ్చింది. ప్రత్యర్థులను కూడా సమ్మోహితుల్ని చేయగల నాయకుడు. ఎల్లప్పుడూ పేదవారికి అండగా ఉండే వైయస్సార్ వారి గుండె చప్పుడు అయ్యారు. ఆయనలా ప్రతిఒక్కరూ క్రమశిక్షణ అలవర్చుకోవాలని అయోధ్య రామిరెడ్డి పిలుపునిచ్చారు.

## జనవరి నుంచి మరో 62 అన్న క్యాంటిన్లు

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్‌లపై ప్రజల్లో పాజిటివ్ రెస్పాన్స్ ఉంది. అందుకే దీన్ని ప్రతి అసెంబ్లీ నియోజవర్గంలో ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇప్పటికే దాదాపు 113 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లు ఉన్నాయి. ఇప్పుడు మిగతా 62 నియోజకవర్గాల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే జనవరి నాటికి ప్రతి నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం బిల్డింగ్‌లు నిర్మిస్తుంది. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ప్రక్రియ కూడా ప్రారంభించేశారు. ఈ భవనాలను డిసెంబర్‌కు పూర్తి చేసి జనవరిలో అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని చూస్తున్నారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రూ.61 లక్షలతో ఒక్కో భవనం నిర్మిస్తున్నారు. అంటే ఇప్పుడు కొత్తగా నిర్మించే భవనాలకు ప్రభుత్వం రూ.41.70 కోట్లు ఖర్చు చేస్తుంది. పేదలి ఆకలి తీర్చేందుకు ఈ అన్న క్యాంటీన్ కాన్సెప్ట్ తీసుకొచ్చారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 205 అన్న క్యాంటీన్‌లు ఉన్నాయి. వాటిలో 1,84,500 మంది ఫుడ్ తీంటున్నారు. దీనిపై ప్రభుత్వం నెలకు రూ.11 కోట్లు ఖర్చు చేస్తోంది. అంటే ఏడాదికి రూ.132 కోట్లు వెచ్చిస్తోంది. అన్న క్యాంటీన్‌లలో ఐదు రూపాయలకే అన్నం పెట్టడంతో ఈ క్యాంటీన్లు ప్రజాదరణ పొందాయి. ఉదయం టిఫిన్ మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం కూడా పెడుతున్నారు. ఇలా ఫుడ్ పెట్టేందుకు టిఫిన్‌పై 17 రూపాయలు, మధ్యాహ్నం, రాత్రి భోజనంపై చెరో 29 రూపాయలు ఖర్చు చేస్తోంది. మొత్తంగా ఒక వ్యక్తి అన్న క్యాంటీన్‌లో మూడు పూటల భోజనం చేస్తే ఆ వ్యక్తిపై 75రూపాయలు ఖర్చు పెడుతున్నందన్నమాట. క్వాలిటీ ఫుడ్ ఐదు రూపాయలకే పెడుతుండటంతో నియోజక వర్గస్థాయిలో పెడితే మంచిందనే ఆలోచన ప్రజల్లో వచ్చింది. ఇదే విషయాన్ని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు 70 అన్న క్యాంటీన్‌లు ఏర్పాటుకు ఓకే చెప్పారు. ఇప్పుడు ఉన్నవి ఎక్కువ పట్టణ, నగర ప్రాంతాలకే పరిమితం అయ్యాయి. అందుకే ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో క్యాంటీన్ ఉండేలా సర్దుబాటు చేస్తున్నారు. కొత్తగా మరో 62 నిర్మిస్తున్నారు. వాటిని జనవరిలో ప్రారంభించేలా ప్లాన్ చేస్తున్నారు.

## మూలపేట నుంచి మరో జాతీయ రహదారి

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మరో తీపికబురు చెప్పింది.. ఉత్తరాంధ్రలో కీలకమైన మరో గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ నేషనల్ హైవేకు లైన్ క్లియర్ అయ్యింది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నుంచి భీమిలి వరకు గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ హైవే నిర్మాణం కానుంది. ఇటీవల ఈ హైవే గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు.. దీంతో ఓకే చెప్పారు. ఈ హైవే మూలపేట పోర్టుకు అనుసంధానంగా ఉంటుందని చెబుతున్నారు. పర్యావరణానికి అనుకూలంగా, వేగంగా వెళ్లేందుకు ఉపయోగంగా ఉంటుందంటున్నారు.విశాఖపట్నం నుంచి భీమిలి వరకు జాతీయ రహదారి ఉంది.. భోగాపురం దగ్గర ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం జరుగుతోంది.. అటు శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టుకు ఆరు లేన్ల రహదారి అవసరం ఉందన గుర్తించారు. అందుకే భోగాపురం ఎయిర్ పోర్టుకు, మూలపేట పోర్టుకు కనెక్టివిటీని పెంచే పనిలో ఉన్నారు.. విశాఖపట్నం వరకు లింక్ చేయనున్నారు. అటు పర్యాటకం అభివృద్ధి చెందడంతో పాటుగా ఆక్వా పరిశ్రమలు కూడా వస్తాయని భావిస్తున్నారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ హైవేకు సంబంధించి ఫోకస్ పెట్టారు. ఆయన కూడా ఈ కోస్టల్ నేషనల్ హైవే ఆవశ్యకతను కేంద్రానికి వివరించారు. అయితే సుమారు 200 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ నేషనల్ హైవేకు భూ సేకరణ ఏపీ ప్రభుత్వం చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఈ హైవేకు సంబంధించి ఆదేశాలు ఇంకా రాలేదని.. ఒకవేళ వస్తే కనుక డీపీఆర్ రెడీ చేస్తామంటున్నారు అధికారులు. ఈ ప్రాంతంలో అటవీ, తీరప్రాంత, జిరాయితీ, స్థలాలు ఎంత అవసరమో గుర్తిస్తామన్నారు.మరోవైపు మూలపేట పోర్టు పరిధిలో అమెరికాకు చెందిన ఎగ్జాంబిల్ కంపెనీ ఏర్పాటుకు ముందుకొచ్చింది. గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ పాలీఇథలీన్ పరిశ్రమను 1,250 ఎకరాల్లో రూ.83,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. గతవారం ఆ సంస్థ ప్రతినిధులు అధికారులతో కలిసి ఈ ప్రాంతాన్ని పరిశీలించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆర్డీవో ప్రభుత్వం సంస్థకు కల్పించే సౌకర్యాలను వివరించారు. మూలపేట పోర్టుకు రైలు, రోడ్డు రవాణా సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు.

# కార్యకర్తల సమక్షంలో ఘనంగా
# వై.యస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు


## రైతు బాంధవుడు, మరుపురాని మరువలేని నాయకుడు రాజశేఖరుడు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 08:** డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా అనపర్తి బాపనమ్మ తల్లి గుడి వద్ద ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ..మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో ప్రజా ప్రయోజనకర కార్యక్రమాలను ప్రారంభించిన మహానేత వై.యస్.ఆర్ సేవలను ప్రతి ఒక్కరూ మరోసారి స్మరించుకున్నారు. రైతులకు విత్తనం అందించడంలో, పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలను అందించడంలో, విద్యార్థులకు ఉచిత విద్యను కల్పించడంలో ఆయన చేసిన సేవలు మరువలేనివి. తాగునీటి కోసం లక్షల కిలోమీటర్ల పైపులైన్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారని

ఇటువంటి మహోన్నత నాయకుడి జయంతిని ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించుకోవడం మా అందరి అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల పార్టీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి టౌన్ అధ్యక్షులు, రంగంపేట మండలం పార్టీ ఇంచార్జ్ నల్లమిల్లి మురళి మోహన బాలకృష్ణారెడ్డి (మురళి), అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, సత్తి వెంకటరెడ్డి, వెలగల లక్ష్మీనారాయణ రెడ్డి, సత్తి గంగిరెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఎంపీటీసీ కొండేటి భీమేశ్వర స్వామి (భీమేష్), ఎంపీటీసీ ఏడుకొండలు, బండారు శ్రీనివాసు, జమ్మి, సత్తిబాబు (బియ్యం కొట్టు), గుంటూరు శ్రీను, చింతా శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు యాసిడ్ రాము, డేవిడ్ రాజు, కృష్ణ, వాసంశెట్టి కోటేశ్వరరావు, వాసంశెట్టి సూర్యనారాయణ రావు,బుల్లి వెంకటరెడ్డి,తిరగటి శివ, షేక్ ఇబ్రహీం, షేక్ జాఫర్, షేక్ నాయబ్ రసూల్, షేక్ లాల సాహెబ్, షేక్ సిక్కిందర్,షేక్ మీరా,నూతిక ప్రకాష్, నూతిక వీర మనోహర్,నూతిక నేనులు,ఆముదాళ్ళ అశోక్, తాడి శ్రీనివాసరెడ్డి, నందికి చిన్న రావు(అబ్రహం), గోపి,ప్రవీణ్,మండ శ్రీను,సత్తి పోతారెడ్డి,మల్లిడి సునీల్ రెడ్డి,తేతలి బుల్లయ్య, తేతలిఅజయ్ కుమార్ రెడ్డి, ర్యాలీకృష్ణ, కానూరి కృష్ణ,మణికంఠ,పిల్లి నాగేశ్వరరావు,చిట్టూరి వెంకటేష్,కాదా దుర్గారావు, చిట్టూరి పుండరీ వాసు(శ్రీను), చింత సుబ్బారెడ్డి , చొల్లంగి ఏడుకొండలు, అంసూరి వెంకటరమణ(పెద్ద) , అంసూరి నాగమల్లేశ్వరరావు, ఆదిత్య రెడ్డి తదితరులు పార్టీ నాయకులు, మండల నేతలు, యువజన విభాగం ప్రతినిధులు, మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైయస్ఆర్ పట్ల తమ అపారమైన ప్రేమను చాటుకున్నారు.

## రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా శ్రీకృష్ణఆధ్వర్యంలో మెగారక్తదానం ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు పిల్లి






**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 08:** డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండపేట నియోజకవర్గ అధ్యక్షుడు చోడే శ్రీకృష్ణ ఆధ్వర్యంలో 30 మంది రక్తదానం చేశారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పిల్లి సూర్యప్రకాష్ మంగళవారం రామచంద్రపురంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి శ్రీకృష్ణ నేతృత్వంలో మండపేట నుంచి పెద్ద ఎత్తున యువత హాజరయ్యారు. తొలుత మండపేటలో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొని మహానేతకు నివాళులర్పించిన అనంతరం వీరంతా రామచంద్రపురం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలే ప్రాణంగా పేదల అభ్యున్నతికి దివంగత వైఎస్ఆర్ చేసిన కృషి, రక్తదానం ప్రాధాన్యతను గూర్చి శ్రీకృష్ణ ప్రసంగించారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన శ్రీకృష్ణను సూర్యప్రకాష్ అభినందించారు.

## గంజాయి కట్టడికి చర్యలు

- గంజాయి కట్టడిలో భాగంగా అనుమానితుల ఇళ్లల్లో విస్తృత తనిఖీలు
- జిల్లా కేంద్రంలో పలు ప్రాంతాల్లో అనంతపురం అర్బన్ డీఎస్పీ ఆధ్వర్యంలో సి.ఐ లు, సిబ్బంది లోతుగా చెకింగ్





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూలై 8 :**అనంతపురం జిల్లాలో గంజాయి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఎస్పీ పి జగదీశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని ప్రాంతాల్లో చెకింగ్ లు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో ఈరోజు అనంతపురం నగరంలో గంజాయి కట్టడిలో భాగంగా అర్బన్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, త్రీటౌన్ మరియు ఫోర్త్ టౌన్ సి.ఐ లు శాంతిలాల్ , జగదీష్ ల ఆధ్వర్యంలో అనుమానితుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. స్థానిక రంగస్వామినగర్, రుద్రంపేట, డీమార్ట్ వెనుకల ప్రాంతం, తదితర చోట్ల గంజాయిపై నిఘా వేశారు. గంజాయి అమ్మినా, కొనుగోలు చేసినా, అక్రమ రవాణాలకు పాల్పడినా చర్యలు తప్పవని సూచించారు. గంజాయి నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గంజాయి రహిత అనంతపురమే ధ్యేయంగా నిఘా మరియు తనిఖీలు చేపడుతున్నామన్నారు. చట్టాలు కఠినంగా ఉన్నాయని... గంజాయి జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి, తదితర మత్తు పదార్థాల జోలికెళితే ఆరోగ్యం నాశనమే కాకుండా ప్రాణాపాయ పరిస్థితులు దాపురించి కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని సూచించారు.

## ఇంటి స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు

**కచ్చితంగా దీన్ని అడ్డుకుంటాం.. అర్హులకు న్యాయం చేస్తాం**
**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్**





**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 8:** ఇళ్లు లేని నిరుపేదలకు ఇచ్చిన స్థలాలతో కొందరు వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన ధర్మవరంలోని పలు కాలనీల్లో పర్యటించారు. ధర్మవరం పట్టణంలోని 21, 22వ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఎల్పీ సర్కిల్ లోని అన్న క్యాంటీన్ వద్ద నుంచి సిద్దయ్యగుట్ట, సాయి నగర్ లలో ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. చాలా చోట్ల ప్రజలు ప్రభుత్వ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. అదే సమయంలో కొన్ని సమస్యలు కూడా శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. డ్రైనేజీలు, రోడ్లు, ఇళ్ల స్థలాల గురించి ఆయనకు విజ్ఞప్తులు చేశారు. స్థానికంగా ఉన్న సచివాలయం సిబ్బందిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి ప్రజల సమస్యలు పరిష్కారం చేసే విధంగా శ్రీరామ్ చొరవ చూపారు. కొన్ని సమస్యలకు ఎక్కడికక్కడే పరిష్కారం చూపారు మరికొన్నింటిని నిర్దేశిత సమయంలోపు పరిష్కరించే విధంగా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి స్థలాల్లో చాలామంది అనర్హులకు దక్కాయని కొందరు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో పేదల ఇంటి స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. దీనిపై శ్రీరామ్ మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన స్థలాలతో ఇలా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వంలో చాలామంది అనర్హులు ఇళ్ల పట్టాలు తీసుకున్నారని.. అలాగే పేదలకు ఎక్కడ స్థలం ఇచ్చారో చెప్పకపోవడం వల్ల వారు ఇళ్లు నిర్మించుకోలేక పోయారన్నారు. ప్రస్తుతం ఆ స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. దీనిని వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించే ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. తాము ఏడాది పాలన గురించి ప్రజలకు వివరించడమే కాకుండా.. వారిని నేరుగా కలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా వచ్చిందని అన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలు కూడా పరిష్కరించేలా చూస్తున్నామని శ్రీరామ్ స్పష్టం చేశారు ....

## రూ.118 కోట్లతో నగరంలో అభివృద్ధి చేశాం

**ఇంకా నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తాం**
**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**





**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 08 :** తొలి ఏడాదిలోనే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 118 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని 27వ డివిజన్ పరిధిలో అశోక్ నగర్ నందు ఆయన ఇవాళ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ఆకస్మికంగా ఆయన నేరుగా స్థానిక నాయకులు నిర్వహిస్తున్న ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వారితో కలిసి ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కాలనీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కూడా తెలుసుకున్నారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటికి మంచి స్పందన కనిపించింది. సంక్షేమ పథకాలపై కూడా హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ అని ఆయనపై నమ్మకంతోనే లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటన తర్వాత 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని.. 8.5లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. గత ఐదేళ్లలో రాజధాని ఏది అంటే చెప్పుకునే పరిస్థితి కూడా లేకుండా చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తర్వాత అమరావతి వేగం పుంజుకుందని 2029కల్లా రాజధాని పూర్తి చేస్తారన్నారు. అలాగే పోలవరం పనులు కూడా 2027 కు పూర్తిచేసే విధంగా ముందుకు సాగుతున్నారన్నారు. అనంతపురం జిల్లాలో గతంలో కియా పరిశ్రమ రావడం వల్ల.. దాని అనుబంధంగా పెద్ద ఎత్తున ఆటోమొబైల్ పరిశ్రమలు వచ్చాయన్నారు. ఇప్పుడు సోలార్, ఇతర రంగాల్లో కూడా పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని దగ్గుపాటి అన్నారు. ఒక అనంతపురం జిల్లాకే పదివేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు గతంలో 1800 క్యూసెక్కులు ఉండగా 3500 క్యూసెక్కులకు పెంచుతున్నారని.. జిల్లాలో సాగు, తాగునీటి సమస్య తీర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు కేటాయించారని దగ్గుపాటి అన్నారు. నగరంలో 750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామన్నారు. నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం కూడా 90 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ ను నగరానికి దూరంగా తరలిస్తామని.. అలాగే ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. 10 నుంచి 15ఏళ్లుగా ఉన్న రోడ్ల సమస్యకు కూడా పరిష్కారం చూపించమన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత అభివృద్ధి జరిగితే వచ్చే నాలుగేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గం పరిశీలకుడు లక్ష్మీనారాయణ, 27వ డివిజన్ ఇంచార్జ్ సరిపూటి శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పి4తో ముక్తేశ్వరరావు కుటుంబాన్ని ఆదుకుంటాం : గద్దె రామ్మోహన్ రావు



**అంకుశం న్యూస్ విజయవాడ జులై 8:** అనారోగ్యంతో మఅతిచెందిన సగ్గుర్తి ముక్తేశ్వరరావు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ గద్దె రామ్మోహన్ అన్నారు. పటమట కౌండిన్య నగర్‌కు చెందిన సగ్గుర్తి ముక్తేశ్వరరావు అనారోగ్యంతో మఅతిచెందారు. ముక్తేశ్వరరావు టిడిపి బూత్ లీడర్‌గా కూడా గతంలో పనిచేశారు. అంతేకాకుండా పార్టీలో చురుకైన వ్యక్తిగా నిస్వార్ధంగా పనిచేశారు. ఇటీవల క్యాన్సర్‌కు గురికావటంతో అనారోగ్యంతో ఇబ్బందిపడుతూ విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందారు. సగ్గుర్తి ముక్తేశ్వరరావు భౌతిక కాయానికి గద్దె రామ్మోహన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పి 4 పథకంలో భాగంగా సగ్గుర్తి ముక్తేశ్వరరావు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ముక్తేశ్వరరావు సతీమణి కీర్తీకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చేలా కఅషి చేస్తానని తెలిపారు. కుమార్తె సగ్గుర్తి సాత్విక చదువుకు పూర్తిస్తాయిలో ఆర్థిక సహాయం చేస్తానని గద్దె హామీఇచ్చారు. మట్టిఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో టిడిపి డివిజన్ ఇన్చార్జ్ గరికిపాటి భద్రి, బిసి నాయకుడు ఆర్.యల్లబాబు, టిడిపి 13వ డివిజన్ అధ్యక్షులు గద్దె ప్రసాద్, శాలివాహన కుమ్మరి కార్పొరేషన్ చైర్మన్ పెరిపి ఈశ్వర్, అర్టీసీ యూనియన్ లీడర్ సగ్గుర్తి ప్రభాకరరావు, టిడిపి , జనసేన నాయకులు ఉన్నారు.

## మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0
## ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

- : ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తల్లిదండ్రులకు ఆహ్వానం అందించాలి
- : వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 08 :** అనంతపురం జిల్లాలోమెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 (మెగా %ూవీ% 2.0) కార్యక్రమం నిర్వహణపై డీఈవో ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడ్ ఖుష్బూ కొఠారి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, డిఎండబ్ల్యుఈ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో కూడా ఈ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని తల్లిదండ్రులకు ఆహ్వానం అందజేయాలని, ఆహ్వానాల అందజేతను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఎంఈఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు యాదృచ్ఛికంగా తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఆహ్వానాలు అందాయా లేదా అనేది తెలుసుకోవాలని, అందకపోతే ఆ విషయం ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు తెలియజేయాలని, వారు అందరికీ ఆహ్వానాలు అందించేలా మానిటర్ చేయాలన్నారు. అన్ని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు మొక్కలు వెళ్లాయా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. అన్ని ప్రైవేట్ సంస్థల్లో కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఖచ్చితంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నిర్వహించేందుకోసం అవసరమైన బడ్జెట్ ను ఆయా పాఠశాలలకు అందించాలన్నారు. అధికారులంతా ఆచరణాత్మకంగా పనిచేసి మెగా పీటీఎం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ఈనెల 10వ తేదీన నిర్వహించే మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్, ఎంపీ హరీష్

- కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు
- ఎన్ని ఆటకాలు కలిగించిన అభివృద్ధి..సంక్షేమం ఆపలేరు
- అభివృద్ధిని అడ్డుకునేందుకే జగన్ కుతంత్రాలు





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 08:**
జగన్ ఎన్ని కుతంత్రాలు వేసినా రాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని, ఫ్యాక్షనిజం కు వంత పాడుతూ జైలు యాత్రలు చేస్తూ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ లు విమర్శించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇరువురు రామచంద్రపురం లోని 7,8,9 వార్డుల్లో ఇంటింటా ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ముందుగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమానం ప్రాధాన్యం ఇచ్చామన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో పులివెందుల పులిగా పిలిపించుకున్న జగన్ కూటమి విజయంతో పిల్లిలా మారిపోయారన్నారు. గత ఐదేళ్లలో కృరమైన పరిపాలనకు ప్రజలు భీతి చెందారన్నారు. తన పాలన నచ్చితేనే ఓట్లు వేయాలని ఎన్నికల్లో ప్రజలతో జగన్ అన్నారని, పాలన నచ్చలేదని అందుకే ప్రజలు వైసీపీని 11 సీట్లే కే పరిమితం చేశారని అయినా బుద్ధి రాలేదని మండిపడ్డారు. మాదక ద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలు చేసేవారని, జైలులో ఉన్న వారిని పరామర్శించడానికి జగన్ వెళుతూ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు. సింగయ్య అనే వైసీపీ కార్యకర్త జగన్ కారుకిందపడి మరణిస్తే అతడిని పక్కకు తీసి మానవత్వం లేకుండా జగన్ వెళ్ళి పోయాడని మంత్రి సుభాష్ గుర్తు చేశారు. వైసీపీ పాలనలో అమర్ రాజా, కియా వంటి పెద్ద కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమేశాడని, కియా కార్ల పరిశ్రమకు ఆటంకాలు కలిగించాడని, కమీషన్ల కోసం కక్కుర్తి పడి పరిశ్రమలు రాకుండా చేశాడని మంత్రి సుభాష్ ధ్వజమెత్తారు. కూటమి పాలనలో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, రానున్న మూడేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ను సువర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన చెప్పారు. జగన్ ఇప్పటికీ మారలేదని రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అరాచకం సృష్టించాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని, పెద్ద సైకోతో పాటు ఎక్కడికక్కడ పిల్ల సైకోలు తయారయ్యారని ఆయన మండిపడ్డారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళుతుంటే చైతన్యవంతులైన ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు సాగుతున్నాయి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కాకుండా కృషి చేసాం అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్,ఆర్అండ్ బి ద్వారా రోడ్లన్నీ బాగు చేసామన్నారు. కూటమి పాలనలో పెన్షన్ రూ.4 వేలు ఇవ్వడం, తల్లికి వందనం, దీపం పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్, డీఎస్సీ, త్వరలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైనా వారు ఇప్పటికీ ఆత్మ పరిశీలన చేసుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. జగన్ హయాంలో రాష్ట్రం ఆర్థిక పతనానికి గురైంది అన్నారు. ఇలాంటి వైసీపీ మళ్ళీ వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందదని ప్రజలే చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పరిశీలకులు కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, అక్కల రిశ్వంత్ రాయ్, గరికపాటి సూర్యనారాయణ, వీరభద్రరావు కూటమి పార్టీ నాయకులు, నియోజకవర్గ, మండల నాయకులు, 7,8,9 వార్డుల కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు వైయస్సార్

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ... మాజీ మంత్రి సాకే శైలజనాథ్





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 8:** శింగనమల మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76 వ జయంతి వేడుకలను మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి సాకే శైలజనాథ్ అనంతరం కేక్ కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన మైనారిటీ వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిట పెన్నిధి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజాశేఖర్ రెడ్డి అని కొనియాడారు. మహానేత వైయస్ఆర్ ఆశయ సాధన కోసం ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి గారు స్థాపించిన మాజీ మంత్రి సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్సార్ కు నివాళులర్పించడం జరిగింది. వైయస్సార్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ కొనసాగించడం జరుగుతుందని అన్నారు,ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు రాజన్న కలలను సాకార దిశగా జగన్ ముఖ్యమంత్రి చేసేవిధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. వైసీపీ అభివృద్ధికి పాటుపడుతున్న నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గం లో ని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు, అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ నందు వృద్ధులకు బ్రెడ్ పండ్లు అందజేశారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశి గోకుల్ రెడ్డి , మండల మాజీ సహకార బ్యాంకు చైర్మన్ బొమ్మన శ్రీరాంరెడ్డి , జెడ్పిటిసి సభ్యులు కంచిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల కన్వీనర్ పూల ప్రసాద్, అంజిరెడ్డి, ఎం వీరాంజనేయులు, జెడ్పిటిసి సభ్యులు, భాస్కర్, మహిళా నాయకురాలు శకుంతలమ్మ, శివమ్మ, సర్పంచులు ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చంద్రన్న పాలనలో సంక్షేమ రాజ్యం





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 8:** రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమం అందుతున్నదని రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కొనసాగుతున్నదని రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత అన్నారురాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం ఇది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామంలో ఆమె సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్తూ ఏడాదికాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పథకాల పేర్లు చదువుతూ మీ ఇంట్లో ఎన్ని పథకాలు వచ్చాయి అని ఆరా తీశారు. కొన్నిచోట్ల ఒకటి రెండు పథకాలు అందలేదని చెప్పగా వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించి పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. పింఛన్లు, తల్లికి వందనం పథకాలపై ప్రతి ఇంటి వద్ద మంచి స్పందన కనిపించింది. ఒకటవ తేదీ తమకు ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇస్తున్నారని అన్నారు. పాఠశాలకు వెళ్లేరోజే తమకు తల్లికి వందనం కింద డబ్బు అందిందని కొందరు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఏడాది కాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లో కూడా అభివృద్ధి చేసి చూపించామన్నారు. మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి ఫలాలు అందాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. మరో రెండు నెలల్లో అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలు కూడా అందిస్తామన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది పాలన గురించి వివరించడమే కాకుండా ప్రజల సమస్యలు కూడా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు....

## మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు

**రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా అనాథలకు అన్నదానం**




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 08:**
సంక్షేమ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దిన మహోన్నతుడు దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అని మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం 76వ జయంతి వేడుకల సందర్భంగా 7వ వార్డులో గల ఆదర్శ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థలో నిరుపేదల సమక్షంలో ఆమె కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. సంస్థలోని వృద్ధులకు, అనాథలకు పలు రకాల ఆహార పదార్థాలతో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఎప్పుడూ చిర స్థాయిలో నిలిచిపోయే వ్యక్తి వైఎస్సార్ అన్నారు.ఎన్నో ఏళ్ళుగా అనాథలను అభాగ్యులను అక్కున చేర్చుకుని ఆకలి కడుపులు నింపుతున్న ఆదర్శ సంస్థ సేవలు అభినందనీయమన్నారు. సంస్థను నమ్ముకుని జీవిస్తున్న అనాథల కోసం నిర్వాహకుడు కొల్లి విశ్వనాథం చేస్తున్న సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మందపల్లి రవి కుమార్,షేక్%డ%షేక్ మాజి కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా,సొసైటీ మాజీ చైర్మన్ పెంకే గంగాధరం వైస్సార్సీపీ నాయకులు ఎర్రగుంట అయ్యప్ప,మొండి మురళి, సాధనాల శివ భగవాన్,తణుకు అశోక్,పేరూరి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ బాబా దేవాలయంలో ఈనెల 10న గురుపౌర్ణమి వేడుకలు..





**అంకుశం న్యూస్ విజయవాడ- జులై 8:-** కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ లో ఉన్న శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వార్ల ఆలయంలో ఈ నెల 10వ తేదీ గురువారం... గురు పౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి జి వి ఎస్ పద్మావతి ట్రస్టీలు సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, ఎం దుర్గాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి స్వరూప శ్రీ విజయ దుర్గ అమ్మవారికి ప్రీతిగా శ్రీ చక్ర నవావర్ణార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర పూజ ఋత్విక్ వరుణ, మహాన్యాస పారాయణ, సూర్య నమస్కారములు, శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి వారి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 108 కళశాభిషేకం, శ్రీ దక్షిణామూర్తి స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి అభిషేకములు మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారికి 108 కేజీల పుష్పాభిషేకము శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతము, లక్ష్మీ గణపతి పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమం జరుగుతాయని ఆలయ చైర్మన్ పద్మావతి తెలిపారు. యాజ్ఞాక బ్రహ్మ శ్రీకరం మురళీ శర్మ, ఆలయ అర్చకులు ఇటికాల నాగ పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో పూజాభిషేక కార్యక్రమాలు జరగనున్నాయని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని చైర్మన్ పద్మావతి కోరారు.

## రైతు సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

**మామిడి మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి జులై 8:** రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తేమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి పేర్కొన్నారు. నల్లమాడ మండలం మూలప్ప గారి పల్లి కి చెందిన మహిళా రైతు సరస్వతికి మామిడి మొక్కలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంపిణీ చేసిన మామిడి మొక్కలను మహిళా రైతు సరస్వతి కి చెందిన 2.50 ఎకరాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతుల సంక్షేమం గురించి ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు డ్రిప్పు స్ప్రింకర్లు వ్యవసాయ పరికరాలను రాయితీతో అందజేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్ ,టీడీపీ సీనియర్ నాయకులు కేశవ రెడ్డి, సలాం , ఎల్ఐసి నరసింహులు, బుట్టి నాగభూషణం, రామచంద్ర, రాయుడు ,భాగ్య ,సుబ్బరాయుడు , విష్ణు, ఎపిడీఓ ఆజాద్ , ఏపిఓ రఘునాథ్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంట్లో ఆడవాళ్లను ఇలాగే మాట్లాడుతావా...

**ప్రశాంతిరెడ్డిపై చేసిన వ్యాఖ్యల మీద పరిటాల సునీత ఆగ్రహం**

**మహిళా లోకం అతనికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపు**



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 8:** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. ప్రసన్న మాటలకి సభ్యసమాజం సిగ్గుపడుతోందన్నారు. వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేయడం, మహిళలని కించపరచడం మొదటి నుంచి వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందన్నారు. వారు అధికారంలో ఉండగా ఇలాగే మహిళల్ని అవమాన పరిచారని.. ఇప్పుడు కూడా ఆ పద్దతి పోలేదన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి వారి ఇంట్లో ఆడవాళ్లను కూడా ఇలాగే మాట్లాడితే ఊరుకుంటారా అని నిలదీశారు. మహిళలు ఎన్నో అవరోధాలు, కష్టాలు, అవమానాలు ఎదుర్కొని రాజకీయాల్లో రాణిస్తుంటారని.. అలాంటి వారిని వీలైతే ప్రోత్సహించాలి కానీ.. ఇలా కించపరచడం సరైంది కాదన్నారు. ఒక మహిళా వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడే హక్కు ఎవరిచ్చారో చెప్పాలన్నారు. ఇటీవల అమరావతిలో మహిళా లోకాన్ని కించపరిచేలా సాక్షి ఛానల్లో ప్రసారాలు చేశారని.. అవి మర్చిపోక ముందే ఏకంగా మహిళా ఎమ్మెల్యేను ఇలా మాట్లాడుతున్నారంటే.. ఇదంతా ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డి ఇచ్చిన అలుసు అన్నారు. దీనికి కచ్చితంగా మహిళా లోకం బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రసన్నకుమార్ రెడ్డి వైసీపీ నుంచి సస్పెండ్ చేయాలని.. అలాంటి వ్యక్తులు రాజకీయాలకు అర్హులు కాదని సునీత అన్నారు.